# శారద

రచన :
''మాధవ్''

రాత్రి 10 గంటల సమయం వసంతకాలపు రాత్రి ఆహ్లాదకరంగా ఉంది. అది మల్లెల సౌరభం మత్తెక్కించే కాలం. వెన్నెలరేడు చల్లని పాలవెన్నెల దినంతాలు నింపుతున్నాడు. పెళ్ళివారి ఇల్లు పెద్ద కోలాహలంగా లేకపోయినా పిల్ల పెద్ద కొంచెం సందడిగానే అటూ ఇటూ తిరుగుతున్నారు. శారద మనస్సు మాత్రం వీటికన్నిటికి అతీతంగా ఏదో ఆలోచిస్తోంది. తను ఊహించినది ఏదీ జరగక వద్దనుకున్నది జరిగింది. ఇంతవరకు జరిగినదానికి తను చాలా యాంత్రికంగా నిలబడినా, ఇంక వచ్చేదాన్ని ఎలా ఎదుర్కోవాలో అని తుఫాను సమయంలో సముద్రంలా మనస్సు అల్లకల్లోలంగా వుంది. లాంఛనాలు అన్నీ పూర్తిఅయినాక ముత్తైదువులు శారదను గదిలోనికి తీసుకొని వెళ్లి విడచిపెట్టి బయటతలుపులు మూసి వెళ్ళిపోయేరు. భయంతో కంపించిపోయింది. కాళ్ళు వణుకుతున్నాయి. గుండె దడదడా కొట్టుకుంటోంది. పెదాలు తడారిపోతున్నాయి. కళ్లు తిరుగుతున్నాయి. భూమిబ్రద్దలై అండంలోకి తను దిగిపోతూ ఉన్నట్టు అనుభూతి చెందుతున్నది. గదిలో ఎవరుఉన్నది? ఎలా ఉన్నదీ? గది ఎలా అలంకరించి ఉనదీ కూడా గుర్తించే స్థితిలోలేదు. కళ్ళముందు క్రొత్తగా విడుదలైన ''మానవుడు-దానవుడు'' సినిమాలో సత్యనారాయణ, కృష్ణకుమారిని బలవంతం చేస్తూఉన్న దృశ్యం కనిపిస్తోంది. ఏం చెయ్యడానికి తోచక బయటికి వెళ్ళలేక, గదిలో ఉండలేక అవస్థపడుతూఉన్న సమయంలో అతను నవ్వుతూ, ఏదో మాట్లాడుతూ దగ్గరకివచ్చి భుజంమీద చెయ్యివేసి, ఏదో అనబోయేలోపల తుళ్ళిపడి క్రిందపడబోయి మంచం పట్టుకొని నిలదొక్కుకొని ప్రస్తుతం తను ఉన్నస్థితి అవగాహన చేసుకొంది. భుజంగరావు తనని మాటల్లోకి దింపాలని ''ఏం ఆలోచిస్తున్నావు? అంత పరధ్యాన్నంగా వున్నావు. నేను ఇక్కడ ఉన్నాననే గుర్తించినట్టులేదు'' అని ఎన్నో ప్రశ్నలు సమాధానానికి ఎదురుచూడకుండా వేస్తున్నాడు. శారద కొంత కోలుకొని ఇంక మూగనోము లాభంలేదని తను చెబుదామనుకొన్నది చెప్పేలోపలే భుజంగం ''ఇదంతా నీకు కొత్తలాగుంది అంత భయమెందుకు'' అంటున్నాడు ఇది వినడానికి చాల కర్కశంగా ఉంది.

శారద మనస్సు చివుక్కుమంది. ఏ స్త్రీగాని, పురుషుడుగాని ఈ తొలిరేయికోసం వేయికళ్ళతో ఎదురుచూసి అది అనుభవంలోకి వచ్చినప్పుడు ఎంత ఆనందానుభూతులు పొందుతారో పుస్తకాల్లో చదవడమేగాని తనకి ఇది నిజంగానే కొత్తగాఉంది. అడవి బాపిరాజుగారి 'నారాయణరావు' చదివినప్పుడు శారదని ''నువ్వు ఇలా ప్రవర్తిస్తావనుకోలేదు. నాలోఉన్న ఈ పురుషత్వ సౌభాగ్యం మరుభూములలో మాహానది ఇంకిపోయినట్టు నశించిపోవలసినదేనా? అని దూరంనుంచే ఆవిడతో అంటూ బలవంతం చెయ్యకుండానే తన సౌజన్యతను సంస్కారాన్ని ప్రకటిస్తాడు కథానాయకుడు నారాయణరావు. ''కృష్ణవేణి'' ముప్పాళ రంగనాయకమ్మగారి నవలలో అరుణ 'నాకు తలనొప్పిగా ఉంది రెస్టుకావాలి, మీరు వేరే మంచంమీద పడుకోండి' అంటుంది. 'నేను పశువునా నీ ఆరోగ్యంతో సంబంధం లేకుండా బలవంతం చెయ్యడానికి? అరుణా అమృతాంజనం రాయనా?'' అని లాలిస్తూ అడిగిన సంఘటన గుర్తుకు వస్తోంది. కోడూరి కౌసల్యాదేవిగారి ''చక్రభమణం''లో ''వికసించని స్త్రీ హృదయం నిర్మలది. కావాలని నాకు అసుగుణంగా త్రిప్పుకోగలను. కాని తనంతట తానుగా నాకు దగ్గర కావాలి' అని మాధవితో చక్రవర్తి అన్నమాటలు చెవుల్లో మారుమ్రోగుతున్నాయి. చదివిన కథలలో నాయకుల లక్షణాలన్నీ ఉండాలనికాదు. కానీ చూసిందికి, చూసిందికికూడా ఇబ్బందిగా వుండే స్వరూపం, పొట్టిగా బక్కపలచగా ఆముదము రాసి దానిమీద బొగ్గులగుండ జల్లినట్టు మెరిసే నల్లని మేనిఛాయ, అతిగా ధూమపానం చెయ్యడంవల్ల, పెదవులు అసలే మోటుగా ఉండటంచేత చూసిందికి చాల అసహ్యంగా ఉన్నాయి. రెండువేళ్ళ మధ్య సిగరెట్టు అలా అవిరామంగా వెలుగుతోంది. ఎదుటివారి కది ఇష్టమో అయిష్టమో తెలిసికోకుండా గుప్పు గుప్పు మని పొగలు వదులుతున్నాడు. ఏదోఒకటి మాట్లాడుతూనే ఉన్నాడు. తొలిపరిచయంలోనే ఇంత ఎక్కువ చనువు తీసుకోవడం, ఎదుటి మనిషిని కూర్చోమనైనా చెప్పకుండా నిలబెట్టి మాట్లాడడం అదీచూస్తే చాలా అసహ్యంగాఉంది. తనుమాత్రం ఠీవిగా కూర్చొని కబుర్లు చెబుతున్నాడు. మగజాతికున్న దర్జా అంతా ఒలకబోస్తున్నాడు. దిగ్గునలేచి శారద దగ్గరకివచ్చి భుజంమీద చెయ్యివేసి తనవైపుకి తిప్పుకుంటూ కళ్ళల్లోకి చూశాడు. ఆ స్పర్శ ఇంకెవరికైనా విద్యుత్తు ప్రవహించినట్టు ఉన్నా, తనకిమాత్రం దహించివేస్తున్నట్టు ఉంది. ఆ చూపు చల్లగా ఆత్మీయత, ప్రేమ వెల్లివిరిసేటట్టు కాకుండా గ్రీష్మఋతువులో 12 గంటల

వేళ ఆదిత్యుడు నిప్పులుకక్కే వేడికిరణాలలావున్నాయి. కొంచెం వెనక్కి రెండడుగులువేసి "ఇలా ఇతని బాహు బంధాలలో ఎందరు నలిగిపోయారో? నేనుఎన్నోదానో? ఎంతమందిలోనో ఈ అనుభవం? తనకి క్రొత్తకాకపోయినా నాకుమాత్రం క్రొత్త అని తెలియదా? తెలిసి ఇలా అడుగుతా డేమిటి? అని అనుకొని ఇంక ఊరు కుంటే లాభంలేదని ఎవరితోనో అన్నట్టు' తిరుపతి వెళదా మనుకున్నాను. తిరిగి వచ్చేక మిగిలినవన్నీను" అంది శారద. భుజంగం నవ్వుతూ "వెంకన్న భక్తురాలివా? సరేకానీ నాకుమాత్రం అభ్యంతర మేమిటి? రేపే బయలుదేరుదామా? అంటూ దిండుఒకటి తెచ్చిఇచ్చాడు. శారదకి ఒళ్ళు మండిపోయింది. ఏమిటి ఇతని వరస క్రింద పడుకోమనా? ఆడదంటే అరణం ఇచ్చిన బానిసఅను కున్నాడా? మాటవరుసకి తనని మంచంమీద పడుకో మంటే సభ్యత తెలియకుండా వెళ్ళి పడుకుందనుకు న్నాడా? అని అనుకుంటూ తలక్రింద దిండుపెట్టుకొని అతనికి కనబడకుండా తను తెచ్చుకున్న నిద్రమాత్ర వేసేసుకుంది. ఓగంటకి ఒళ్ళు తెలియని నిద్ర పట్టేసింది.

ఏ జీవికైనా నిద్రేకదా? బాధల నన్నిటిని మరిపింప చేసేది. అదే దీర్ఘనిద్ర అయితే మరి మళ్ళీ ఈ ప్రపంచం లో సంబంధంలేకుండా అన్నిటికి అతీతమైన సౌఖ్యాన్ని చ్చేది. మళ్ళీ తిరిగిరాని లోకాలకి తీసుకొని వెళ్ళేదీను. శారద ప్రస్తుతానికి అన్నిటిని మరచి హాయిగా నిద్ర పోయింది.

భుజంగం అదే పనిగా సిగరెట్టు కాలుస్తూ 'ఆ!ఇదొక వంక లేకపోతే దేవుడిమీద భక్తా? పాడా? ఎంత హాయిగా నిద్రపోతోంది. ఇక్కడ ఒక వ్యక్తి ఉన్నా డని అతని అవసరం తీర్చడం తన భాధ్యతని తెలియదు కాబోలు కొంచెంసేపు మాట్లాడ్డానికేం? అందుకూ దేవుడు వొప్పుకోడా? మంచి దేవుడే! అందుకే కాబోలు అంత వేగం అది చిన్న వయస్సులో పెళ్ళిచేసేశాడు. నాకు దేవుడు, భక్తి, మొక్కులుఅంటే నమ్మకంలేదని ఈసారి గట్టిగా చెప్పాలి. లేకపోతే ఈ చాదస్తం ఎవడు భరి స్తాడు? తనకి ఇది క్రొత్త కాకపోయినా అనవసరంగా ఎదురుగా ఆడది అసుంలోను తనకి హక్కయినది ఉండే కూడా గుటకలు వేస్తూ కాలం గడపవలసి వచ్చినందుకు విసుక్కుంటూ నిద్రలో మునిగిపోయేడు.

* * * *

ఎవరికోసం ఆగకుండా ఎవరి కష్ట సుఖాలలోనూ సంబంధంలేకుండా సూర్యభగవానుడు తూర్పుదిక్కున రాత్రంతా సముద్రంలో దాగొని మళ్ళీ ప్రస్తుత ప్రపం చంలో అడుగుపెడుతూఉన్నట్టు ఎఱ్ఱని రంగులు పులుము కొని తనకోసం నిరీక్షిస్తూఉన్న కమలాలను వికసింప చేయాలని బయలుదేరి వస్తున్నాడు. రాత్రంతా దాగొని తమ ప్రియతముడి ఆగమనానికి నిరీక్షిస్తూ ఉన్న పద్మాలు దూరంనుంచే వెలుగురేఖలు చూచి వికసిత వదనాలలో స్వాగతం పలికిందికి సిద్ధంగా ఉన్నాయి. ఎవరో తట్టి లేపినట్టు తుళ్ళిపడి లేచి తన ఉనికి ఇంక అక్కడబాగుం డదని గబగబా చీర సర్దుకొని అక్కడ రాత్రి అంతా మరోవ్యక్తి ఉన్న సంగతికూడా మరచిపోయి తలుపు తీసుకొని తొందరగా పెరట్లోఉన్న బాత్‌రూమ్‌లోకి వెళ్ళిపోయింది శారద.

బ్రష్‌మీద పేస్టువేసుకుంటూ తన దురదృష్టాన్ని పదే పదే గుర్తు చేసే సంఘటనలు తలుచుకుంటూ తన పని కానిస్తోంది. ఒకటిన్నర సంవత్సరము క్రిందట అన్నగా రికి పెళ్ళికావడం, తదుపరి వాళ్లు తమ యింటికి ఎన్నా ళ్ళకు రావడం గుర్తొస్తోంది. వదినగారితో వాళ్ళ అమ్మ, చెల్లెళ్లు వచ్చేరు. అన్నగారు తనకు చేసిన నిరావాకం ఇది. ప్రపంచంలోను సంఘంలోను అడిగిన వాళ్ళలోను, అడగని వాళ్ళలోను చెల్లెలు పెళ్ళయితేగాని తను పెళ్ళి చేసుకోనని, అది తన దీక్ష అని, బాధ్యతని ఎవరు పిల్లని చెప్పవచ్చినా అంటూ, బాధ్యతని ఎదుర్కొనే ధైర్యం లేక వాయిదాలు వేస్తూ వచ్చి, సమయం మించిపోయిన తరువాత ఒక శుభముహూర్తాన అమ్మ బ్రతికిఉండగా చెయ్యగలిగినన్ని శుభకార్యాలు చేసేద్దామని అమ్మని సంతోషపెట్టడానికే తను ఈ వయస్సులో పెళ్ళి చేసు కుంటున్నానని చెప్పాడు.

రాత్రి 9 గంటలు కాకుండానే, అమ్మా! విశాలా పువ్వులు పెట్టుకో, తెల్లచీర కట్టుకో మరోసారి ముఖం కడుక్కో సాయంత్రం అనగా దువ్వుకున్న తల మరో సారి దువ్వుకో అంటూ కూతురికి చెబుతోంది అన్నయ్య అత్తగారు అయ్యో! ఈవిడ చిన్నపిల్లా అన్నీ ఇలా చెప్ప డానికి? ఉన్న మగవాళ్లు వింటూఉంటే ఒళ్ళు చచ్చి పోతోంది. వదినగారుకూడా చదువుకొన్నదేకదా! వాళ్ళ మ్మని వారించదేమిటి? లేక ఆవిడకి పిచ్చా? అల్లుడ్ని బాబు! మళ్ళీ వీధిలోకి వెళ్ళిపోకు మరీ ఆలస్యమైపోతుంది తొందరగా భోజనాలు ముగించి పడుకోండి. అని వచ్చిన స్నేహితులలో కూడా మాట్లాడనివ్వకుండా వుంది. అన్నయ్య ఆవిడ చెప్పినట్టు తు.చ తప్పకుండా ఆదరిస్తు న్నాడు. తెల్లవారుజామున వదిన తనంతటతాను లేచి వచ్చేలోపలే అత్తయ్య అమ్మా! విశాలా విస్సునలేచి బయటికి రా తల్లీ అంటూ అందరికి వినపడేలాగు పిలుస్తూ వుంటే మళ్ళీ అన్నయ్యే కాదు ఏ మగవాడు ఆ మాటలు విన్నవాళ్ళు కనిపించినా ముఖం చూసిందికి చచ్చేసిగ్గుగా

ఉంది. ముప్పయి పైబడి సినిమాలు చూస్తూ, పుస్తకాలు చదువుతూఉన్న నేటి యువతీ యువకులకి ఎప్పుడో 15 సంవత్సరాల పిల్లలకి చెప్పినట్లు చెబుతూ వుంటే ఎవరికి ఎలా వున్నా శారదకి మాత్రం చాలాబాధగావుంది. తల ఎత్తి ఏ మొగాడి ముఖం చూచినా చచ్చేసిగ్గుగా వుంది. కానీ దేవుడిదయవల్ల రాత్రి ఏం జరిగినా తెలుసుకొనే వాళ్ళు ఇలా ప్రతిదీ ఆర్భాటంచేసేవాళ్లు లేనందుకుచాలా సంతోషంగాఉంది. స్నానం చేసి వంట యింట్లో అమ్మ కాఫీ కలుపుతూవుంటే అక్కడవచ్చి కూర్చుంది.

అన్నయ్యవచ్చి తన పెద్దరికాన్ని ప్రదర్శిస్తూ 'ఇవాళే శారద, బావగారు తిరుపతి వెళతారు శ్రీనివాసుడ్ని దర్శించుకొని వస్తారు' అని అమ్మతో తనేకదా ఇంత ఘన కార్యం చేశాననే అహంభావంతో దర్జాగా చెబుతున్నాడు. అక్కడే ఉండి అంతా వింటున్న శారద తనకి ఇదివరకే తెలిసినట్లు బయటికి తెలియనీయకుండా కూర్చున్నది. ఇంతలో వదినగారు వచ్చి "ఏవమ్మా శారదా! ఇంకా రాత్రి అనుభూతులు నెమరువేసుకొంటూ కూర్చుంటే అవతల రైలుకి టైం అవుతోంది. బట్టలు అవీ సర్దుకోండి" అని తన కర్తవ్యం అయిపోయినట్లు అక్కడి నుండి వెళ్ళిపోయింది. అమ్మకి ఇదంతా ఆశ్చర్యంగా వుంది. ఎప్పుడూ 'శారద' అనే వ్యక్తి ఉందని, దానికి ఇంత ప్రత్యేకత చూపిస్తారని ఆవిడ అనుకోలేదు. వెయ్యి రూపాయిల జీతం, బంగళా, కారు హోదా అన్నీ ఉన్న భుజంగది వీళ్ళకి అండగా దొరికేడు. అవి అన్నీ శారద పేరు చెప్పుకొని అనుభవించేవారు వీళ్ళంతా అనీ ఆవిడ గ్రహించలేదు. కొడుకు కోడలు చూపే ప్రేమకి ఆవిడ మురిసిపోయింది.

శారద నాలుగు చీరలు ఇంకా కావలసిన సామానులు ఒక పెట్టెలో పెట్టి పరధ్యాన్నంగా ఏదోఆలోచిస్తోంది. భుజంగం వచ్చి ప్రక్కనే నిలబడి, తలపై చెయ్యి వేసి 'అయిందా సర్దుకోవడం, కారువచ్చింది, నాబట్టలు కూడా ఇందులోనే పెట్టు' అంటూ ఏదో మాట్లాడుతున్నాడు. అతను ఇచ్చిన బట్టలు అందుకొని పెట్టలోపెట్టి తాళం వేసి బయటికి వచ్చింది. అన్నలు, వదినలు అంతా స్టేషన్ వరకు వచ్చి దిగపెట్టేందికి సిద్ధంగాఉన్నారు. కారు కదిలి పోయింది. వెనక వాళ్ళంతా టాక్సీలో వస్తున్నారు.

కారు నల్లని తారురోడ్డుమీద అతివేగంగా పోతోంది ఇద్దరు మౌనంగా కూర్చున్నారు. డ్రైవరు ఉన్నాడని భుజంగం అతిగా మాట్లాడకపోయినా, ఉండి ఉండి శారద ముఖంలోకి చూస్తున్నాడు. ఆ చూపులు భరించ లేకుండా వుంది. టిక్కెట్లు కొనడానికి తనవద్దనున్న సొమ్ము అతనికి ఇచ్చేద్దామని హేండ్ బేగ్ తెరచి నూరు రూపాయలనోటు పైకి తీసి, అతనిచేతిలో పెట్టబోయింది 'ఇదేమిటి' అన్నట్టు చూసేడు భుజంగం. అది అందుకుంటూ 'ఎందుకు' అని అడిగేడు. 'టిక్కెట్లు కొనడానికి' అంది శారద. 'నాదగ్గర ఉందిలే' ఇది నువ్వు వుంచుకో' అన్నాడు. 'లేదు అమ్మ ఈ సొమ్ముతోనే కొనమంది అంది. 'ఇదొకరకం మొక్కు లా వుంది' అంటూ హేళనగా నవ్వుతూ అది జేబులో పెట్టుకున్నాడు. ఇతనితో ప్రయాణం అనేసరికి ఆవిడకి పైప్రాణాలు పైనే పోతున్నాయి.

స్టేషన్ వచ్చేసింది. కారు దిగి వెళ్ళి రెండు సెకండ్ క్లాసు టిక్కెట్లు కొన్నాడు భుజంగం. రిజర్వేషన్ కోసం విశ్వప్రయత్నంచేసి కండక్టరుకి ఓ పది రూపాయలుఇచ్చి ఒక బెర్తు రెండు సీట్లు చేయించేడు. మరో పది నిముషాలలో రైలు పొగలు కక్కుతూ అలసిపోయిన రాక్షసుడిలా నిప్పులు కక్కుతూ, కోపంలో ఉన్న సింహాది గర్జనలా కూత వేసూ ప్లాట్ ఫారంమీద ఆగింది. ఎవరి తొందరలో వాళ్ళు ఉండి ఎక్కేవాళ్లు ఎక్కుతున్నారు, దిగే వాళ్లు దిగుతున్నారు. అన్నయ్య ఆత్రుతతో ఎక్కవలసిన కంపార్టుమెంటు వెతుకుతున్నాడు. వదినలు హాస్యాలు ఆడుతున్నారు. వెంకటాచలపతిని మళ్ళీ సంవత్సరానికి పండంటి కొడుకునిమ్మని అడగమంటున్నారు. అన్నయ్య పళ్ళు, పువ్వులు, గోల్డుస్పాట్ డ్రింక్స తెచ్చి కంపార్టుమెంటులోకి అందించాడు. భుజంగం 'అభిసారిక' సెక్స మేగజైన్ డిటెక్టివ్ పుస్తకాలు రెండు కొని తెచ్చి బెర్తు మీద పడేశాడు. వదిన అందరు ఏదో ఒకటి అతనితో మాట్లాడుతూనే వున్నారు. రైలు ఒక పెద్ద కేక పెట్టి అందరినీ తన త్రోవ కడ్డు లెమ్మనట్టు సెగలు, పొగలు కక్కుతూ కదిలిపోయింది. చూపుమేరవరకు వదినలు, అన్నయ్య చెయ్యి వూపుతూ, కనుమరుగవగానే ఎవరి దోవన వాళ్లు వెళ్ళిపోయేరు.

రైల్లో భుజంగం బెర్తుమీద హోల్డాల్ విప్పి దిండు ఒకటి తీసి శారదకి ఇస్తూ ఆమెను తన ప్రక్కని కూర్చోమన్నట్టు చెయ్యిపట్టుకొని లాగేడు. 'మీరు పడుక్కోండి నేను కూర్చుంటాను' అంటూ దినపత్రిక తీసుకొని ఎదుటి సీటుమీద కూర్చుంది. ఎదుట ఎవరో ఉన్నట్టు గమనించి అది సిగ్గేమోనని ఊరుకున్నాడు. శారదకి గతం అంతా సినిమాలా ఒక్కసారి కళ్ళఎదుట వినపడసాగింది.

* * * *

మొట్టమొదట శ్రీధర్ తో పరిచయం. అది వేసవి సెలవుల తరువాత యూనివర్సిటీ తెరచినరోజులు. అన్నయ్య బి. యస్. సి. ఆనర్సులో చేరినతొలిరోజులు, పదిరోజులు

అయిపోయింది అప్పుడే చేరి. ఊళ్ళో చాలా సందడిగా ఉంది. ఆరోజు జగన్నాథుని రథోత్సవం. ఎక్కడా రోడ్డుమీద ఖాళీలేకుండా ఆడ, మగ, పిల్లా, పెద్దా అందరూ చీమల బారుల్లా నడుస్తున్నారు. 'బెలూన్స్' బొమ్మలు, అక్కుపిడతలు, మిఠాయీలు అన్నీ కొనుక్కొని గుంపులు గుంపులుగా వస్తున్నారు. అందులో మధ్యమధ్య బెలూన్స్ పేలిపోయిన శబ్దం, అదిపోయినందుకు పిల్లల ఏడుపులు అన్నీ కోలాహలంగా కనిపిస్తున్నాయి. శారదకి కూడా స్కూలు తెరచిన తొలిరోజులు. 5 వ ఫారమ్ పాసై యస్. యస్. యల్. సి. లోకి వచ్చింది. ఆఏడు పబ్లిక్ పరీక్షకు వెళుతూంది. అంటేనే ఎంతో మురిసిపోతోంది. నాన్ డిటేల్స్ కొనుక్కొనివచ్చి వీధి గుమ్మంలో నిలుచుని వచ్చేపోయే ప్రజలనిచూస్తోంది. ఎదుటింటి పాపతో మాట్లాడుతోంది. ఇంతలో పచ్చగా, నాజూగ్గా తెల్లని బట్టల్లో అతినిరాడంబరంగాఉన్న ఒక యువకుడు గుమ్మంలో నిలబడి ఏం అడగాలో తెలియక 'ఫణీంద్రనాథ్ ఉన్నారా?' అని అడిగేడు. అన్నయ్య స్నేహితులు చాలామంది వస్తూఉంటారు. ఎవరొచ్చినా తనని కొరుక్కుతినేసినట్టు చూడ్డంతప్ప స్వచ్ఛంగాచూసి అడిగిన వాళ్ళులేరు. 'తెలీదండీ; ఉన్నాడో లేడో చూసి చెబుతాను. ఎవరు వచ్చేరని చెప్పను?' అని అడిగి కన్నిప్పకుండా ఒక్కసారి చూసి మళ్ళీ ముఖం క్రిందికి దించేసుకుంది.

అతను అమ్మాయిగారి కంగారుకు చిన్నగా నవ్వి 'శ్రీధర్ వచ్చాడని చెప్పండి' అన్నాడు. తొందరగా లోపలికి వచ్చేసి అన్నయ్యని చూసి అతను వచ్చినట్టు చెప్పింది. రెడీగావున్న 'ఫణి' అతనితో కలిసి అలా వీధిలోకి వెళ్లిపోయేడు. తరువాత క్రమేపీ అన్నయ్య ద్వారా అతను రాజమండ్రినుండి వచ్చినట్టు ఇక్కడ తనతోపాటే ఆనర్స్‌లో చేరినట్టు ఎవరో చదువు చెప్పిస్తూ వున్నట్టు తెలిసింది.

ఒకసారి చూసినా ఎన్నటికీ మరువలేనిరూపం. మాట సౌమ్యత, అతని కళ్లలోని నిర్మలత్వం అన్నీ శారదకి మరుపురాకుండా వున్నాయి. ఇదేమిటి? అన్నయ్యకోసం ఎందరో వస్తారు అందరిని ఎన్నోసార్లు చూసింది. ఇతన్ని మాత్రం ఎన్నడూ మరువలేకుండా వుంది. శారదకి 16 సంవత్సరము అయినా అమ్మాయి పెరిగిన వాతావరణం అటువంటిది. ఈ ప్రపంచంలో స్త్రీ పురుష సంబంధం గూర్చిన విషయాలు ఏవి తెలియవు. పెళ్ళి చేసుకొన్న అన్నయ్యలు అందరూ వేరుకాపురం పెట్టారు. అక్కలు బావలు ఎప్పుడు కలిసిరాలేదు. తండ్రి అజ్ఞానంలోనే పోయేరు. తను పెరిగిన వాతావరణం అంతా చాలా విభిన్నమైనది. ఇంతవరకు క్లాసు పుస్తకాలు తప్ప మరియే ఇతర పుస్తకాలు చదవలేదు. జరిగిన సెలవులలో ఏం తోచక ఎదురింటి నీలవేణిని ఏదైన పుస్తకం ఇవ్వమంటే అడవి బాపిరాజుగారి 'నారాయణరావు' ఇచ్చి ఇది చాల బాగుంటుంది చదవమంది. అది చదివిన దగ్గర నుండి అప్పుడే యవ్వనంలో అడుగుపెడుతూవున్న శారదకి ఆకథలో నాయికకూడా శారదే అవడంచేత ఎప్పుడైనా పెళ్ళంటూ చేసుకుంటే నారాయణరావులాంటి వాడినే చేసుకోవాలి అని అనుకుంది. అంతే మళ్లీ ఆ విషయమే మరచిపోయింది. శ్రీధర్ కనుపించగానే ఆ కథలో హీరో కళ్ళముందు కదులాడి తాను ఊహించుకొన్నది, తను చూచిన వ్యక్తి సరిగ్గా శ్రీధరేనని ఒక నిర్ణయానికొచ్చి మనసు మళ్లించుకోలేక ఎప్పుడు సాయంత్రం అవుతుందా అన్నయ్యకోసం శ్రీధర్ వస్తాడా అని స్కూలు నుంచి వచ్చి పుస్తకాలు ముందువేసుకొని సైన్స్‌బొమ్మలు వేస్తూనో, సోషల్ నోట్స్ వ్రాస్తూనో ఎదురుచూస్తూండేది. రోజూ కాకపోయినా రెండుమూడు రోజులకొకసారి వస్తూపోతూ ఉండేవాడు. ఎప్పుడు నిరాడంబరంగా తెల్లని బట్టల్లో జీవితంలో ఏదోపోగొట్టుకున్నట్టు దీనంగా ముఖం ఉండేది. నవ్వినా అది విషాదమిళితమైనదేగాని చిరునవ్వు వెన్నెల్లు చిందించేదిగాలేదు. శారదకి అతని బాధ ఏమిటో తెలుసుకొని ఓదార్చాలన్న బలమైనకోరిక ఉండేది. అది ఎప్పటికి తీరనిది. అతను రాగానే లోపలికి వెళ్ళిపోయి అన్నయ్యవుంటేచెప్పేది. ఫణి రెడిగావుంటే వెంటనే వెళ్లిపోయేవాడు. లేకపోతే స్నానం చేస్తున్నాను కూర్చోమను అని చెప్పేవాడు. ఇలా చెప్పవలసి వచ్చినప్పుడు ఎంతో భయంగా ఎలా చెప్పాలా? అని అనుకుంటూ వచ్చి 'కూర్చోండి స్నానం చేస్తున్నాడు అన్నయ్య' అని చెప్పి అతను వచ్చి కూర్చున్నదీ లేనిదీ కూడా చూడకుండానే లోపలికి వెళ్ళిపోయేది. అతన్ని చూడాలని, మాట్లాడాలని మనసు ఘోషిస్తూఉన్నా అతను ఏమనుకుంటాడో అని మనస్సునే మందలించేది. అమ్మ అప్పుడప్పుడు అతనితో మాట్లాడుతూ అతని వివరాలు, స్వగ్రామం, కులం, మతం, అన్నీ అడుగుతూ ఉండేది. సెలవులకు వెళ్లివచ్చినతరువాత యోగక్షేమాలు అన్నీ వివరంగా అడుగుతూఉంటే, తనకి పరోక్షంగా అన్ని విషయాలు తెలుస్తూఉండేది. అతనిది అతిసామాన్యమైన కుటుంబమనీ అతికష్టంమీద ఇక్కడికి చదువుకునేందుకు వచ్చేననీ, ప్రభుత్వం స్కాలర్‌షిప్ ఇస్తోందనీ చెప్పాడు. ఇలా ఆ మూడు సంవత్సరాలు నడచిపోయాయి. సాయంత్రం అతనికోసం నిరీక్షిస్తూ, చదువుకుంటూ, బొమ్మలువేసుకుంటూ గడిచిపోయింది. శారదకు మధ్యలో

# ఆకస్మిక ధన లాభం

రచన:
శ్రీ పరిణం రామచంద్రమూర్తి

జోగారావ్ రవీంద్రా ఆటోమొబైల్స్‌లో పనిచేస్తున్నాడు. అసలు జోగారావ్ అనేకంటే వాడ్ని 'జోక్స్' రావ్ అంటే బాగుంటుందేమో. ఎందుచేతనంటే వాడెప్పుడూ జోక్స్ కట్ చేస్తుంటాడు. కొన్ని జోక్స్ నవ్వు రాకపోయినా ఏడుపు తెప్పిస్తాయి కూడి మొత్తంమీద వాడు మాట్లాడే మాటల్లో ఎక్కువ జోక్స్ దొర్లుతుంటాయి.

అసలు వాడిపేరు వాళ్ల తాతగారిది. వాడికి బారసాల నాడు ఆ పేరు పెట్టేముందు చిన్న వాగ్యుద్ధంకూడా జరిగింది.

వాగ్యుద్ధమేమిటి చిన్నసైజు రణరంగంగానే మారింది వంటిల్లు. వాళ్ళమ్మ విసిరే గ్లాసులు, గరిట్లతో.

వాడి కాపేరు పెట్టడం వాళ్లమ్మ కంతమాత్రం ఇష్టం లేదు. ఫేషన్‌గాను, నాజూగ్గా రమేష్ అనో, కుమార్ అనో పెడదామంది భర్తతో.

"అదేమిటి కాంతం వాళ్ళ తాత పేరు పెట్టకపోతే మా అమ్మ ఊరుకొంటుందా"—అన్నాడు వాళ్ళనాన్న.

వాళ్ళ నాన్నకి తల్లంటే ఎంతో భక్తి, ప్రేమ. ఏ చిన్న విషయంలోనూ ఆవిడ మాట జవదాటడు. వాళ్ళ ఆవిడ ఏది చెపితే అంత. చెప్పాలంటే వాళ్ళమ్మ గీచిన గీటు దాటడు, అంతటి మాతృభక్తి పరాయణుడు.

పాపం తండ్రి చనిపోవటంతో 'నాన్నగారెలాగూ పోయారు. అమ్మ మనస్సేవిధంగానూ కష్టపెట్టకూడదని' నిశ్చయించుకున్నాడు.

'బాబుకి చచ్చి స్వర్గంలో ఉన్న వాళ్ళ తాత పేరు పెడదాంరా, ఆయనలా బ్రతికి వృద్ధిలోకివస్తే అంతే చాలు. ఆయన బ్రతికుండి మనవడిని చూసుకొనే యోగ్యత నోచుకోలేకపోయారు. ఆయన పేరు పెడితే స్వర్గములో యున్న ఆయన ఆత్మ సంతోషిస్తుంది.' అంది వాళ్ళ బామ్మ.

'ప్రతీ విషయంలోనూ ఆవిడ చెప్పినట్టే వినాలా, ఏమిటి? నా కొడుక్కి నాఇష్టంవచ్చిన పేరు పెడతాను. మధ్యన ఆవిడ ఇష్టం ఏమిటి"— అంటూ చిన్న రాగం తీసింది కాంతం ఆ రాత్రి గదిలో అడుగుపెడుతూనే.

'పోనీలే కాంతం పెద్దఆవిడ ఏదో కోరింది, అలాగే చేస్తే పోలే. అయినా పేరులో ఏముంది. మనిషిగుణంలో ఉంది గొప్పతనం కాని, ఒకడు ధర్మారావు అని పేరు పెట్టుకొని అడ్డమయిన పాపం పనులు చేస్తుండవచ్చు. ఇంకొకడు హరిశ్చంద్ర అని పేరు పెట్టుకొని ఎప్పుడూ అబద్ధాలాడుతుండవచ్చు. పేరు గురించి ఇంత రాద్ధాంతం ఎందుకు అయినా ఇంత చిన్న విషయంలో ఆవిడ మాట కాదని ఆవిడమనస్సు కష్టపెట్టడ మెందుకు'అనునయించబోయాడు వాళ్ళ నాన్న.

దానితో ఆవిడ మరీరెచ్చిపోయింది. 'మీకు రాద్ధాంతలాగే కనిపిస్తుంది. ఎంతసేపూ అమ్మ! ఆవిడ మనకు కష్టపడుతుందనేకాని, కట్టుకున్న పెళ్ళాం వుంది, దానికి మనసుంటుంది, అదికూడా కష్టపెట్టుకుంటుందనెఆలోచనే లేదు'—సాగదీసింది కాంతం.

'పోనీలే కాంతం ఈసారి ఆవిడ ఇష్టమే కానీ వచ్చేసారి మనకి పుట్టే పిల్లాడికి నీ ఇష్టమొచ్చిన పేరే పెడదాం' అంటూ భరోసా ఇచ్చాడు.

'ఆఁ ఇప్పుడు నామాట విన్నారు కనకనా? అప్పుడు నా ఇష్టం వచ్చిన పేరు పెట్టడానికి. అయినా మీరు ఎప్పుడయినా నా మాటకు విలువిస్తేగా'—అంటూ గునిగింది.

మొత్తంమీద ఆవిడ నోదార్చేసరికి తాతలు దిగొచ్చారు. ఆఖరికి వాళ్ళ నాన్నమ్మే తన మాట నెగ్గించుకొంది. ఆవిడ భర్త పేరే 'జోగారావ్'—అని పెట్టేరు. ఇది వాడి పేరును గూర్చిన గాథ.

వాడికి చిన్నప్పటినుంచి రిపేర్సు చేయటం అతీ ఇంట్రెస్టు. 'నేను పెద్ద మెకానిక్ నవుతా' వనేవాడు.

వాడు పదేళ్ళప్పుడోసారి వాళ్ళనాన్న సైకిల్ రిపేరు చేశాడు. ఫలితంగా బ్రేకు పడక వాళ్ళ నాన్న ఒక పెద్ద యాక్సిడెంటు తప్పి చిన్న దెబ్బలతో బయటపడ్డాడు. ఇంటికి రాగానే వాడి వీపు రామకీర్తన పాడింది వాళ్ళ నాన్న చేతిలో.

హైస్కూల్లో చదువుతూండగా ఒకసారి వాళ్ల అలారం టైమ్‌పీస్ ఆగిపోయింది. దాన్ని విప్పిదీసి ఏపార్టు

---

ఒకటి అర మాట్లాడటంతప్ప, పెద్ద చెప్పుకోతగ్గ చనువు సన్నిహితం ఏర్పడలేదు, ఆఖరున అతను వెళ్ళిపోతూ ఉన్న రోజున అతన్ని అన్నయ్య తనతోపాటువచ్చి తన యింట్లో రెండురోజులు గడుపమని అడిగేడు. బామ్మ కూడా మరీమరీ చెప్పడంచేత పోస్టలునుండి ముందుగానే వచ్చేశాడు. వదినలు పుట్టింటికి వెళ్ళడంచేత అన్నయ్యలు ఆఫీసుకి కెళ్ళడంచేత అన్నీ శారదే చూసుకోవలసి వచ్చింది. శారదావాళ్ళదికూడా అతి సామాన్యమైన కుటుంబం కావడంచేత అతిథులకు వేరే గదులు, పనిమనుష్యులని ఏర్పాటు చేసేందికి అవకాశం లేదు. ఏదో ఉన్న దానిలోనే మర్యాదచేసి పంపాలి. (సశేషం)